నమస్తే తెలంగాణ

నిపుణ

Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

8 మే 2024

పేజీలు 8

nipuna

Every Wednesday Free Suppliment

నమస్తే మిత్రమా!

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?

ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి

96725 33434

మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

86396 99985

86396 99986

# సీఏపీఎఫ్‌లో అసిస్టెంట్ కమాండెంట్స్



డిగ్రీ పూర్తిచేసి ప్రభుత్వ కొలువు కోసం ఎదురు చూస్తున్నారా? చక్కటి శరీర దారుఢ్యం ఉండి దేశ సేవ చేయాలనుకుంటున్నవారికి ఇదొక సువర్ణావకాశం. గ్రూప్ ఏ స్థాయి ఉద్యోగం. మంచి జీతభత్యాలు, పదోన్నతులకు అవకాశం. వీటన్నింటి సమాహారమే కేంద్ర సాయుధ బలగాల్లో అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులు. ఈ పోస్టులకు ఎంపిక విధానం, అర్హతలు తదితర వివరాలు సంక్షిప్తంగా....

- **వయస్సు:** 2024, ఆగస్టు 1 నాటికి 20 – 25 ఏండ్ల మధ్య ఉండాలి.
- పురుష/మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **విద్యార్హత:** గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు నిర్దేశిత శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.

**శారీరక ప్రమాణాలు**

- **పురుషులు:** ఎత్తు – 165 సెం.మీ., ఛాతీ – 81 సెం.మీ. (గాలి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ. వ్యాకోచించాలి)
- బరువు– కనీసం 50 కేజీలు ఉండాలి.
- మహిళలు: ఎత్తు – 157 సెం.మీ.
- బరువు – కనీసం 46 కేజీలు ఉండాలి.

**నోట్:** ఎత్తుకు తగ్గ బరువు ఉండాలి. దీనికి సంబంధించిన వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ఎంపిక విధానం**

**రాతపరీక్ష:** యూపీఎస్సీ నిర్వహిస్తుంది.

- రాతపరీక్ష తేదీ – ఆగస్టు 4
- రాతపరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. పేపర్ – 1 ఉదయం 10 నుంచి 12 వరకు. పేపర్ – 2: మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు.
- **పేపర్ – 1:** జనరల్ ఎబిలిటీ, ఇంటెలిజెన్స్ పై ఉంటుంది. 250 మార్కులకు నిర్వహిస్తారు.
- ప్రశ్నపత్రం ఆబ్జెక్టివ్ విధానంలో ఇంగ్లిష్/హిందీలో ఉంటుంది.

**నోట్:** నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంటుంది.

- **పేపర్– 2:** ఎస్సె రాయాల్సి ఉంటుంది. ఇది ఇంగ్లిష్/హిందీ భాషలో రాయాలి. ప్రిసైస్ రైటింగ్, కాంప్రహెన్షన్ తదితర కమ్యూనికేషన్/లాంగ్వేజ్ స్కిల్స్‌ను పరీక్షిస్తారు.
- రాతపరీక్షలో అర్హత సాధించినవారికి పీఈటీని నిర్వహిస్తారు.

**ఫిజికల్ స్టాండర్డ్స్/ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్**

- 100 మీటర్ల దూరాన్ని పురుషులు 16 సెకండ్లలో, మహిళలు 18 సెకండ్లలో పూర్తి చేయాలి.
- 800 మీటర్ల దూరాన్ని పురుషులు 3 ని|| 45 సెకండ్లలో, మహిళలు – 4 ని|| 45 సెకండ్లలో పూర్తిచేయాలి.

**లాంగ్‌జంప్:** మూడు అవకాశాల్లో పురుషులు 3.5 మీటర్లు, మహిళలు 3 మీటర్ల దూరం జంప్ చేయాలి.

**షాట్‌పుట్:** (7.26 కేజీలు) – పురుషులు 4.5 మీటర్ల దూరం విసరాలి.

- పీఈటీ, శారీరక ప్రమాణాల పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

**ఇంటర్వ్యూ/పర్సనాలిటీ టెస్ట్**

- శారీరక ప్రమాణాల పరీక్షలో అర్హత సాధించిన వారికి యూపీఎస్సీ ఇంటర్వ్యూలను నిర్వహిస్తుంది. దీనికి 150 మార్కులు.
- **తుది ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా చేస్తారు.

- సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (అసిస్టెంట్ కమాండెంట్) ఎగ్జామినేషన్ – 2024 నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది.
- **వివరాలు:** వివిధ కేంద్ర బలగాల్లో ఉన్న ఖాళీల భర్తీకి యూపీఎస్సీ రాతపరీక్షను నిర్వహిస్తుంది.
- **పోస్టు:** అసిస్టెంట్ కమాండెంట్

**మొత్తం ఖాళీలు– 506**

**విభాగాల వారీగా ఖాళీలు...**

| సంస్థ | ఖాళీలు |
|---|---|
| బీఎస్ఎఫ్ | 186 |
| సీఆర్‌పీఎఫ్ | 120 |
| సీఐఎస్ఎఫ్ | 100 |
| ఐటీబీపీ | 58 |
| ఎస్ఎస్‌బీ | 42 |
| మొత్తం | 506 |

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ